Truth of News

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్

సోమవారం, 26 జూలై విజయవాడ సంపుటి: 01 - సంచిక : 77 పేజీలు : 08 వెల రూ.6.50


Published from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi



తిరుపతి ఇస్కాన్‌లో ప్రత్యేకాలంకరణలో శ్రీకృష్ణుడు

IRS PUBLICATIONS

irspublications12@gmail.com



# తెలుగు వారిదే అగ్రస్థానం

## తెలంగాణాలో ఆన్‌లైన్‌లో పార్టీ సభ్యత్వం: సీఎం చంద్రబాబు

**హైదరాబాద్-సూర్య వాస్తవం - ఆగస్టు 25**


ప్రపంచంలో తెలుగువారు అగ్రస్థానంలో ఉండాలనే ఆలోచనతోనే నిరంతరం పనిచేస్తున్నానని సీఎం చంద్రబాబు వెల్లడిం చారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో పార్టీ శ్రేణులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. తెలంగాణలో పార్టీ బలోపేతంపై ముఖ్యనేతలతో చంద్రబాబు చర్చించారు. తెలంగాణ టీడీపీ అధ్యక్షుడి ఎంపికపైనా చర్చించినట్లు తెలుస్తోంది. 2047 కల్లా ప్రపంచంలో తెలుగువారు అగ్రస్థానంలో ఉండాలనే ఆలోచనతోనే నిరంతరం పనిచేస్తున్నానని సీఎం చంద్రబాబు వెల్లడించారు. 2047 వందేళ్ల స్వాతంత్ర్య వేడుకల్లో భారత్ అగ్రస్థానంలో ఉండాలని, అందులో తెలుగు రాష్ట్రాలు మొదటి స్థానంలో ఉండేలా కృషి చేయాలి సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. తెలంగాణాలో టీడీపీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. ఈ క్రమంలో తెలంగాణాలో ఆన్‌లైన్‌లో పార్టీ సభ్యత్వం తీసుకొనే ఏర్పాటు చేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. అంతే కాకుండా తెలం గాణాలో యువకులకు ఎక్కువ




ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. 15 రోజులకు ఒకసారి రాష్ట్రానికి వచ్చేందుకు ప్రయత్నిస్తానని అందరినీ కలిసి అభిప్రాయాలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు అన్నారు. తెలంగాణ తెలుగుదేశం పార్టీపై ఏపీ సీఎం చంద్రబాబునాయుడు దృష్టి సారిం చారు. అందులో భాగంగా ఆదివారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్టు భవన్‌లో టీటీడీపీ నాయకులతో ఆయన సమావేశమయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి టీడీపీ శ్రేణులు, అభిమానులు ఎన్టీఆర్ భవన్‌కు భారీగా తరలివచ్చారు. సమా వేశంలో తాజా రాజకీయాలపై చర్చించారు. ఈ సందర్భంగా తెలుగు దేశంపార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీతోపాటు అన్ని స్థాయిల్లోని కమిటీలను రద్దు చేశారు. వీలైనంత త్వరగా రాష్ట్రానికి కొత్త అధ్యక్షుడిని నియమిస్తామని వెల్లడించారు. రా ష్ట్రంలో టీడీపీని క్షేత్ర స్థాయి నుంచి బలోపేతం చేయాలని నేతలకు సూచించారు. ఇకపై అన్ని గ్రామాలు, మండలాలు, జిల్లాల వారీగా సభ్యత్వాలపై ప్రత్యేకంగా ఫోకస్ చేయాలని నేతలను కోరారు. సభ్య త్వాలను పెద్ద ఎత్తున నమోదు చేయించిన నేతలకు పార్టీలో తగిన ప్రాధాన్యం ఉంటుందని స్పష్టం చేశారు. తనకు రెండు రాష్ట్రాలు రెండు కళ్లవంటివనీ, రెండు ప్రాంతాలు సమానాభివృద్ధి చెందాలనేదే టీడీపీ అభిమతమని పేర్కొన్నారు.

- మిగతా 2లో..

## విధాన రూపకల్పనకు కులగణనే పునాది



**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం - ఆగస్టు 25**

కుల గణన విధాన రూపకల్పనకు పునాది అని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ (అలహాబాద్)లోని శనివారం నిర్వహించిన సంవిధాన్ సమ్మాన్ సమ్మేళన్ కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడారు. విధాన రూపకల్పనకు కుల జన గణన పునాది అవుతుందని, ప్రతి కమ్యూనిటీ సంఖ్యను తప్పనిసరిగా నమోదు చేయాలని అన్నారు. ప్రభుత్వం, విద్యలో అన్ని వర్గాలకు ప్రాతినిథ్యం ఉండేలా రిజర్వేషన్లపై 50శాతం పరిమితిని సవరిస్తామని చెప్పారు. దేశ జనాభాలో 90 శాతం మంది వ్యవస్థలో భాగం కాదని అన్నారు. కులగణన చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారని, ప్రధాని మోడీ హయాంలో పూర్తికాకపోతే.. మరో ప్రధాని చేస్తారని అన్నారు. కుల గణన ఖచ్చితంగా జరుగుతుందని, అడ్డుకోలేమని అన్నారు. కులగణన లేదా ఆర్థిక సర్వే లేదా సంస్థాగత సర్వేను నిరోధించలేమని, 50శాతం రిజర్వేషన్ల పరిమితి కూడా పడిపోతుందని అన్నారు. కులగణన నిర్వహించి ఒబిసిని కలుపుతామని బిజెపి చెబుతోందని, అయితే కులగణనలో కేవలం ఒబిసిని ప్రస్తావిస్తే సరిపోదని అన్నారు. దళితులు, ఒబిసి (ఇతర వెనుకబడిన తరగతులు), గిరిజనులు, మహిళలు, మైనార్టీలు, సాధారణ కులాల వారు ఎంతమంది ఉన్నారనే దానిపై స్పష్టత కావాలని అన్నారు. కులగణన డిమాండ్ ద్వారా రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు యత్నిస్తున్నామని అన్నారు. రాజ్యాంగం పేదలకు, రైతులకు, కార్మికులకు రక్షణ కవచమని స్పష్టం చేశారు.

## విద్యార్థులు శాస్త్రవేత్తలుగా మారేందుకు

# ప్రోత్సాహం అందిస్తా

**హైదరాబాద్-సూర్య వాస్తవం - ఆగస్టు 25**

అంతరిక్ష పరిశోధన ఫలాలను సక్రమంగా వినియోగించుకుంటే దేశం మరింత అభివృద్ధి పథంలో ముందుకెళ్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. అంతరిక్ష విజ్ఞానంపై విద్యార్థి దశ నుంచే అవగాహన పెంపొందించడం అవసరమన్నారు. శాస్త్రవేత్తలుగా మారేందుకు అవసరమైన ప్రోత్సాహం



- మిగతా 2లో..

# మహిళలందరూ లక్షాధికారులు కావాలి

## - జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్

**తిరుపతి కలెక్టరేట్-సూర్య వాస్తవం - ఆగస్టు 25**

జిల్లా లోని స్వయం సహాయక సంఘంలోని మహిళలందరినీ లక్షాధి కారులను చేయా లనేదే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉద్దేశమని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. ఆదివారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు మహారాష్ట్ర నుండి భారత ప్రధాని మంత్రి నరేంద్ర మోది లక్ పతి దీదీ కార్యక్రమం ప్రారంభించగా జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, పిడి డిఆర్డిఏ ప్రభావతి కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం

- మిగతా 2లో..



## ఆసక్తికరంగా అంతరిక్ష విశేషాల

# చిత్ర ప్రదర్శన

**తిరుపతి కలెక్టరేట్ -సూర్య వాస్తవం - ఆగస్టు 25**

జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో గూడూరులో ఏర్పాటు చేసిన అంతరిక్ష విశేషాల చిత్ర ప్రదర్శన (ఫోటో ఎగ్జిబిషన్) మూడు రోజుల పాటు ఆసక్తికరంగా సాగింది. ఆగస్టు 23న గూడూరు శాసనసభ్యులు డా. పాశిం సునీల్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభమైన ఈ ప్రదర్శనను గూడూరులోని 50కి పైగా పాఠశాలలు,

- మిగతా 2లో..





# తెలుగువారిదే అగ్రస్థానం

(మొదటిపేజీ తరువాయి)

పార్టీ నుంచి నేతలు వెళ్లిపోయినా.. గ్రామాల్లో టీడీపీకి బలమైన క్యాడర్ ఉందని చెప్పారు. క్యాడర్ నమ్మకాన్ని వమ్ము చేయకుండా నేతలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఏపీ తరహాలోనే కష్టపడి పని చేయాలని కార్యకర్తలను కోరారు. రాష్ట్రంలో టీడీపీని బలోపేతం చేయడం కోసం ఇకపై ప్రతినెలలో రెండు రోజులు రాష్ట్రానికి వస్తానని చెప్పారు. రాష్ట్రంలో పార్టీకి నూతన జవ సత్వాలు అందించేందుకు యువ రక్తాన్ని ప్రోత్సహిస్తామన్నారు. రానున్న రోజుల్లో పార్టీ క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని సూచిం చారు. తెలుగు ప్రజలు 45 ఏండ్లుగా తనను ఆశీర్వదిస్తూ వస్తున్నారని చెప్పారు. అందుకు తగినట్టే పార్టీ నిరంతరం ప్రజలకు సేవ చేస్తుందని తెలిపారు.

**చంద్రబాబుతో బాబు మోహన్ భేటీ**

ఏపీ సీఎం చంద్రబాబునాయుడును మాజీ మంత్రి బాబు మోహన్ ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో ఆదివారం కలిశారు. రాజకీయాలపై చర్చించారు. బాబు మోహన్ త్వరలో తెలంగాణ టీడీపీలో చేరే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## ఆసక్తికరంగా అంతరిక్ష విశేషాల

# చిత్ర ప్రదర్శన

(మొదటిపేజీ తరువాయి)

కళాశాలలకు చెందిన 10వేల మందికి పైగా విద్యార్థులు తిలకించారు. జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా గూడూరులోని వివిధ పాఠశాలల విద్యార్థులకు నిర్వించిన పోటీల్లో ప్రథమ, ద్వితియ, తృతియ స్థానాల్లో నిలచిన విద్యార్థులకు ప్రతిరోజు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాల్లో బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన అంతరిక్షంలో మోడీతో సెల్ఫీ కౌంటర్ విద్యార్థులను విశేషంగా ఆకర్షించింది. ప్రతి ఒక్కరూ సెల్ఫీ దిగేందుకు ఆసక్తి చూపించారు. ప్రదర్శనలో భాగంగా ఐసిడిఎస్, ఆరోగ్య, సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ, పోస్టల్ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ భారత ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించిన విశేషాలను పిల్లలకు తెలియజేశాయి. రెండోరోజు కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన అంతరిక్ష వారోత్సవాల అవగాహన ర్యాలీ ప్రత్యేకంగా ఆకట్టుకుంది. శాస్త్రవేత్తల ఛాయా చిత్రాలతో సాగిన ర్యాలీ భారతదేశ విజయాన్ని కళ్ళకు కట్టింది. గూడూరు శాసన సభ్యులు, మున్సిపల్ కమిషనర్ సహా కార్యక్రమానికి హాజరైన పలువురు ప్రముఖులు నిర్వాహకులను ప్రశంసించారు. విద్యార్థులకు శాస్త్రసాంకేతిక అంశాల పట్ల అవగాహన కల్పించే విధంగా ప్రదర్శనను ఏర్పాటు చేయటం పట్ల అభినందలు తెలియజేశారు.

**పర్యావరణ పరిరక్షణ సందేశం**

చంద్రయాన్ –3 విజయం ప్రతి భారతీయుడు గర్వించవలసిన అంశమని, అదే సమయంలో భూమి మీద పర్యావరణాన్ని కూడా కాపాడుకోవలసిన అవసరం ఉందని కార్యక్రమానికి విచ్చేసిన వక్తలు అభిప్రాయపడ్డారు. అంతరిక్ష దినోత్సవ ప్రదర్శనలో భాగంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన "అమ్మ పేరిట ఒక మొక్క" సెల్ఫీ బూత్ మరో ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమం చివరి రోజున కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ దిశగా పిలుపునిచ్చారు.

**విద్యార్థులకు మరింత ప్రయోజనం**

**- భారత ప్రభుత్వ క్షేత్ర ప్రచార అధికారి పరవస్తు నాగసాయి సూరి**

భారత ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, క్షేత్ర కార్యాలయం, నెల్లూరు ఆధ్వర్యంలో ఈ ప్రదర్శనను ఏర్పాటు చేయటం జరిగింది. సైన్స్ అంటే విద్యార్థుల్లో ఉండే ఆసక్తి మరింత ప్రత్యేకమైనది. ఈ ప్రదర్శన వల్ల వారికి ఎన్నో సందేహాలు తీరాయి. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా వారిలో మరింత అవగాహన పెంచుతుంది. ఈ స్ఫూర్తి వారి భవిష్యత్తుకు చక్కని బాటలు వేస్తుంది.

**పర్యావరణ ప్రాధాన్యత తెలుసుకున్నాం - జి. చందన, విద్యార్థిని**

చంద్రమండలం మీద సాధించిన విజయానికి గర్వపడటంతో పాటు, మన పర్యావరణాన్ని కాపాడుకోవాలన్న సందేశం నాకు ఎంతో నచ్చింది. ముఖ్యంగా అమ్మ పేరిట మొక్క కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణ విషయంలోనూ అవగాహన కల్పించటం ఆనందంగా ఉంది. నేను కూడా మొక్కలు నాటి సెల్ఫీని సామాజిక మాధ్యమాల్లో పంచుకుని మరింత మందికి స్ఫూర్తిగా నిలుస్తాను.

**అంతరిక్ష విశేషాలు తెలుసుకున్నాం - కె. మౌనిక, విద్యార్థిని**




అంతరిక్ష విశేషాల చిత్ర ప్రదర్శన నన్నెంతగానో ఆకట్టుకుంది. ముఖ్యంగా అంతరిక్షంలో మోదీతో సెల్ఫీ నాకెంతో నచ్చింది. అంతరిక్ష రంగంలో భారతదేశం సాధించిన విజయాలు, భవిష్యత్ ప్రణాళికలు... ఇలా అన్నింటి గురించి సమగ్రంగా తెలుసు కోగలిగాను. విద్యార్థులకు ఇదెంతో ప్రయోజనకరం.

## విద్యార్థులు శాస్త్రవేత్తలుగా

# మారేందుకు ప్రోత్సాహం అందిస్తా

(మొదటిపేజీ తరువాయి)

అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఆదివారం సాయంత్రం రష్యాకు చెందిన వ్యోమగామి సెర్గి కోర్సకొవ్, స్పేస్ కిడ్జ్ ఇండియా సంస్థ ప్రతినిధులు శ్రీ పవన్ కళ్యాణ్ గారితో సమావేశమయ్యారు. హైదరాబాద్ లోని ఉప ముఖ్యమంత్రి నివాసంలో జరిగిన ఈ సమావేశంలో వాళ్లు చేసిన పరిశోధనలు, తయారు చేసిన శాటిలైట్ల గురించి వివరించారు. ఇటీవల తయారు చేసినా అతి చిన్న శాటిలైట్ డిస్ప్లయర్ ను చూపించి దాని పనితనాన్ని వివరించారు.

**స్పేస్ పార్క్ ఏర్పాటు చేయాలి**

అంతరిక్ష విజ్ఞానంపై విద్యార్థులకు ఆసక్తి పెంచాలంటే రాష్ట్రంలో స్పేస్ పార్క్ ఏర్పాటు చేయాలని స్పేస్ కిడ్జి ఇండియా వ్యవస్థా పకురాలు, సీఈవో డా.కేశన్ కోరారు. స్పేస్ పార్క్ నాసా లో మాత్రమే ఉందని, మన దేశంలో ఎక్కడా లేదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటు చేస్తే విద్యార్థులకు అంతరిక్ష రంగంపై మరింత అవగాహన పెంచవచ్చని అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందించారు.

**రష్యా వ్యోమగామికి సత్కారం**



ఈ సందర్భంగా వ్యోమగామి సెర్గి కోర్సకొవ్ ను పవన్ కళ్యాణ్ సత్కరించారు. చంద్రయాన్ –3 రాకెట్ నమూనాను బహుకరించారు. సెర్గి ఆరు నెలలపాటు అంతరిక్షంలో ఉన్నారు. అక్కడి విశేషాలను, అంత కాలం ఏ విధంగా ఉండగలిగారు, అక్కడ పరిశోధించిన అంశాల గురించి పవన్ కళ్యాణ్ ఆసక్తిగా తెలుసుకున్నారు. ఆయన కోసం ప్రత్యేకంగా తయారు చేయించిన రష్యన్ వంటకాలను రుచి చూపించారు. ఈ సమావేశంలో స్పేస్ కిడ్జ్ ఇండియా ప్రతినిధులు సభ్యులు యజ్ఞసాయి, ఎస్.బి. అర్జునర్, సాయి తన్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళలందరూ లక్షాధికారులు కావాలి

(మొదటిపేజీ తరువాయి)

మహిళలను లక్షాధికారులను చేయడమే లక్ష్యంగా లక్ పతి దీదీ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేయడం జరుగుతోందన్నారు. జిల్లాలోని స్వయం సహాయక సంఘంలోని మహిళ లు పథకాన్ని ఉపయోగించుకుని లక్షాధికారులు కావాలని తెలిపారు. వెలుగు సంస్థ ప్రారంభమై ఇప్పటికి దాదాపు 24 సంవత్సరాలు అయిందని, ఈ సంస్థ ద్వారా స్వయం సహాయక సంఘలోని మహిళలు ఆర్థిక పరిపుష్టి సాధించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని స్వయం సహాయక సంఘాలలోని ప్రతి మహిళ లక్షాధికారి కావాలని కోరుకుంటున్నాను అని మహిళ సాధికారత సాధించే దిశగా ఆర్థిక అభివృద్ధి సాధించాలని తెలిపారు. ఎమ్మెల్సీమాట్లాడుతూ మహిళల సామర్థ్యాన్ని గుర్తించి ఆర్థికంగా భరోసా కల్పించే దశగా కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని స్వయం సహాయక సంఘాల మహిళలు వాటిని సద్వినియోగం చేసుకో కలిగితే లక్షాధికారులు తప్పక అవుతారని తెలిపారు. రేషన్ కార్డ్, ఆరోగ్యశ్రీ, ఇళ్ళపట్టాలు తదితర పథకాలను కూడా మహిళల పేరు మీదనే ఉన్నాయని తెలిపారు. మహిళలు అభివృద్ధి చెందితే రాష్ట్రం దేశం అభివృద్ధి చెందుతుందని కావున మహిళలందరూ లక్షాధికారులు కావాలని ఆశిస్తున్నానని అన్నారు. డిఆర్డిఏ పిడి మాట్లాడుతూ జిల్లాలోని స్వయం సహాయక




సంఘాలలోని మహిళలు ఆదాయ వనరుల వైపు దృష్టి పెట్టాలని తెలిపారు. స్వయం సహాయక సంఘంలోనే మహిళల్లో ఎవరైతే సంవత్సరానికి లక్ష రూపాయల ఆదాయం దాటే మహిళలను గుర్తించడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం చివరి నాటికి జిల్లాలో నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా 101800 మందిని లక్షాధికారులు చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. స్త్రీనిధి, ఉన్నతి, తదితర పథకాల కింద రుణాలు మహిళా సంఘాలకు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం సంవత్సరానికి లక్ష రూపాయల ఆదాయం దాటే మహిళా సంఘాలకు సర్టిఫికెట్స్ మరియు 7905 లక్ పతి దీదీ జీవనోపాధి కొరకు రూ. 98 కోట్ల 11 లక్షల రూపాయలు రుణాల పంపిణీ చెక్కును కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి ప్రభావతి, ఐసిడిఎస్పిడి జయలక్ష్మి, డిఆర్డిఏ డిపియమ్ మాధవి, స్వయం సహాయక సభ్యులు పాల్గొన్నారు.

## తరచూ ప్రమాదాలు జరిగే పరిశ్రమలపై

# కఠిన చర్యలు తీసుకుంటాం

**తిరుపతి కలెక్టరేట్ -సూర్య వాస్తవం, ఆగస్టు 25**

ఇకపై పరిశ్రమల్లో ఎలాంటి ప్రమాదాలు జరగడానికి వీల్లేదని హెూంమంత్రి అనిత అన్నారు. పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన భద్రతపై పరిశ్రమల యాజమానులు, అధికారులతో అనకాపల్లిలో సమావేశం నిర్వహించారు. పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు పాటించకపోవడంతోనే తరుచుగా ప్రమాదాలు జరుగుతాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాదాలు జరిగే పరిశ్రమలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పరిశ్రమల్లో భద్రతపై కమిటీ వేసి ఉన్నత స్థాయి అధికారులతో పర్యవేక్షిస్తామని తెలిపారు. జగన్ పాలనలో పరిశ్రమల భద్రత గాలికి వదిలేసారని మండిపడ్డారు. ఇంతవరకు జరిగింది కాకుండా ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో పరిశ్రమల భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. తరచూ ప్రమాదాలు జరిగే పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకుంటామని అనిత హెచ్చరించారు. భద్రత ప్రమాణాలు పాటించాల్సిందే: ఈ సమావేశంలో పాల్గొన్న ఎంపీ సీఎం రమేష్ మాట్లాడుతూ, పరిశ్రమలో భద్రత ప్రమాణాలు కచ్చితంగా




పాటించాలని అన్నారు. దీనిపై ఉన్నతాధికారులతో ఏర్పాటు చేసిన కమిటీ నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో గుడి నిర్మాణం



**వీరబల్లి-సూర్య వాస్తవం :** మండలం తాటిగుంటపల్లి గ్రామ పంచాయతీ షికారి పాలెం లో తమ సొంత నిధులతో గుడి నిర్మాణం చేస్తున్న గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి మిత్రుడు కేకే రెడ్డి తన సొంత నిధులతో గుడి నిర్మాణం మొదలుపెట్టి దాదాపు పూర్తిగా వస్తున్న సందర్భంలో కేకే రెడ్డి షికారుపాలెం గుడిని సందర్శించి గ్రామస్తులను యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడం జరిగినది వీరబల్లి ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి అడిగిన కోరిక మేరకు శిఖర పాలెం కు రావడం జరిగినది పేద ప్రజలకు అండగా నిలిచే ఉద్దేశంతో గుడి నిర్మాణం మొదలుపెట్టి దాదాపు పూర్తి చేయడం జరుగుతున్నది. అడిగిన వెంటనే గుడి నిర్మాణం కు ముందుకొచ్చిన కేకే రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసిన వీరబల్లి ఎంపీపీ శ్రీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి కేకే రెడ్డి కి సన్మానించడం జరిగినది సుబ్బారెడ్డి మరియు గుంటపల్లి సర్పంచ్ గోపీనాథ్ రెడ్డి ఎక్స్ సర్పంచ్ రామచంద్రారెడ్డి రవి రెడ్డి గ్రామస్తులు మల్లూరు సుబ్బరామరాజు తదితరులు పాల్గొన్నారు.

## గిడుగు జాతీయ సాహితీ సేవా రంగ పురస్కారం రావడం గర్వకారణం



**మైదుకూరు-సూర్య వాస్తవం:** మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన శ్రీ బాల శివ యోగేంద్ర మహారాజ్ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ,తెలుగు ఉపాధ్యాయుడు భూమిరెడ్డి రవి కళ్యాణ్ కు గిడుగు జాతీయ సాహిత్య సేవా రంగ పురస్కారం రావడం ఈ ప్రాంతానికి అత్యంత గర్వకారణం అని వైఎస్ఆర్సిపి రాష్ట్ర నేత ఏపీఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ వెంకటసుబ్బారెడ్డి కొనియాడారు. గిడుగు జాతీయ పురస్కారం రావడం తెలిసి ఆదివారం సాయంత్రం రెడ్యం గొల్లపల్లి లోని భూమిరెడ్డి రవి కళ్యాణ్ స్వగృహానికి స్వయంగా వచ్చి అభినందించి శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సత్కరించారు. రవి కళ్యాణ్ సేవా రంగం, కళారంగం, జర్నలిజం తదితర రంగాలలో ఆయన చేసిన కృషికి గాను గిడుగు అవార్డు వరించడం అత్యంత సంతోషకరదాయకమని రెడ్యం హర్షం వ్యక్తం చేశారు. భూమిరెడ్డి రవి కళ్యాణ్ కు ఇంకెన్నెన్నో అవార్డులు రావాలని అత్యున్నత స్థాయికి ఎదగాలని రెడ్యం ఆకాంక్షించారు. గిడుగు రామ్మూర్తి పంతులు పుట్టినరోజు ఆగస్టు 29 ఆయన జయంతి సందర్భంగా విజయవాడలో ఈ అవార్డు గిడుగు పుట్టినరోజు కానుకగా అందుకుంటున్నారని అభివర్ణించారు.

## జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలు విజయవంతం



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** భాషా అథ్లెటిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ క్రీడా మైదానంలో అండర్ 14,16 బాల బాలికలకు జిల్లాస్థాయి అథ్లెటిక్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో జిల్లా నలుమూలల నుండి 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. అండర్ 14 బాల బాలికలకు ట్రైయాతలాన్ ఏ, ట్రైయాతలాన్ బి, ట్రైయాతలాన్ సి, కిడ్స్ జావెలిన్, అండర్ 16 బాల బాలికలకు 60 మీ 600 మీ లాంగ్ జంప్, హై జంప్, షాట్ పుట్, జావలిన్ త్రో క్రీడాంశాలలో పోటీ నిర్వహించారు. ఈ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన మొదట మరియు ద్వితీయ స్థానాల్లో గెలుపొందిన క్రీడాకారులను సెప్టెంబర్ నెల 14 15 16 తేదీలలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ గుంటూరు లో జరగబోయే ఏపీ స్టేట్ జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ కు జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. ఈ క్రీడల నిర్వహణలో వ్యాయామ సంచాలకులు పి వెంకటసుబ్బయ్య, సునీల్, శివారెడ్డి, ఎర్రన్న, రాఘవేంద్ర, అంకారావు, నాగేశ్వరరావు, రామచంద్రుడు, అనిల్, ఖాదర్ రెడ్డి, దిలీప్, మురళి, నాగేశ్వరరావు మరియు సీనియర్ క్రీడాకారులు రఫీ రబ్బాని సహకరించారని వారందరికీ నిర్వాహకులు అహ్మర్ భాషా కార్యదర్శి భాషా అథ్లెటిక్ ఫౌండేషన్ ధన్యవాదాలు తెలిపారు.

# చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు



**మైదుకూరుల-సూర్య వాస్తవం:** మైదుకూరు ఇందిరమ్మ కాలనీలో నాకాబంది మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన నాకాబంది.

నాకాబంధిలో పాల్గొన్న డివిజన్ పరిధిలోని 6గురు సిఐ లతోపాటు 10మంది ఎస్ఐలు సుమారు 100 మంది కానిస్టేబుళ్లు నాకాబందీలో పోలీసులు సీజ్ చేసిన బైకులు ఆటోలకు సంబంధించిన పత్రాలను చూపించి తీసుకెళ్లాలని సూచించిన డి.ఎస్.పి రాజేంద్రప్రసాద్ తెలపడం జరిగింది ఈ సందర్భంగాడి.ఎస్.పి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కొత్తగా కాలనీలోకి వచ్చిన వ్యక్తుల వివరాలను తెలుసుకొని ఆశ్రయం కల్పించాలని తెలిపారు. వారి కదలికలను గుర్తించి నిగాపెట్టాలని సూచించారు ముఖ్యంగా ఒంటరిగా వచ్చిన వారికి ఎటువంటి వివరాలు తెలుసుకోకుండా ఆశ్రయం కల్పించవద్దని సూచించారు. అనుమానిత వ్యక్తుల వివరాలను పోలీసులకు తెలియజేసి సహకరించాలని కోరారు.

చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారి వివరాలను తెలిపిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. సిఐ సయ్యద్ హసం మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీలో నాకాబంది నిర్వహించడంలోని ఉద్దేశాన్ని తెలిపారు.ఈ కాలనీ పట్టణానికి దూరంగా ఉన్న ప్రాంతం కావడమే కాకుండా ఎక్కువగా బయట వ్యక్తులు నివసిస్తున్న ప్రాంతం అయినందునఇక్కడ నివసించేవారు.ఎక్కువ శాతం రోజువారి కూలీ వృత్తిగా జీవించడంతో ఇక్కడ ఉన్న వారి కదలికలను గుర్తించడానికి అవకాశం లేకపోవడంతో క్రిమినల్స్ దాక్కోవడానికి అవకాశం ఉన్నందున వారి ఆచూకీ కోసం చేశామని తెలిపారు.కొత్తగా వచ్చేవారికి ఆశ్రయం కల్పించే ముందు వివరాలుతెలుసుకోవాలని తెలిపారు. కొత్తగా వచ్చేవారు. ఏం చేస్తున్నారో గమనించాలని కోరారు.

వారి కదలికలు అనుమానంగా ఉంటే పోలీసులకు తెలిపాలని సూచించారు.సారా గంజాయి వంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేస్తుంటే తెలపాలని కోరారు.

ప్రజలు అసాంఘికకార్యకలాపాలకు పాల్పడవద్దని అలా చేస్తున్న వారి వివరాలను పోలీసులకు తెలిపి సమాజానికి తోడ్పడాలని కోరారు. తక్కువ ధరకు వస్తున్నాయని పత్రాలు లేని వాహనాలను కొనుగోలు చేయవద్దని సూచించారు.నాకాబందీలో తనిఖీ చేసిన వాహనాల పత్రాలు చూపించి కొంతమంది తీసుకెళ్లగా పత్రాలు లేని వాటిని సీజ్ చేశారు. తర్వాత అయినా పత్రాలు చూపించి తమ వాహనాలను తీసుకెళ్లాలని వాహనదారులకు సూచించారు. కాలనీల పైన పోలీసులు నిరంతర నిఘా ఉంటుందని ఎవరు ఎటువంటి అగాయిత్యాలకు పాల్పడిన క్షమించేది లేదని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీసు బృందం పాల్గొనడం జరిగింది.

# అక్రమ ప్రమోషన్ రద్దు చేయాలని వినతి

**అన్నమయ్య జిల్లా (రైల్వే కోడూరు సూర్య వాస్తవం)**




రైల్వేకోడూరు మండలంలోని బ్రోజ్జ ఎారి ఎ్ల్లి, అనంతరాజుపేట, కస్టర్లు లో పకృతి వ్యవసాయం, పి ఆర్ పి, గా పని చేస్తున్న, చిత్తూరు జిల్లా నివాసి బి ఉషారాణికి, రెండు రోజుల క్రితం అక్రమంగా ప్రమోషన్ ఇచ్చారని, తక్షణం రద్దు చేయాలని, కోడూరు నియోజకవర్గ శాసనసభ్యులు, అరవ శ్రీధర్ కి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, కలిసి వినతి పత్రం సమర్పించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, అర్హత లేని వారికి డిగ్రీ లేని , టెస్ట్ లో ఫెయిల్ అయిన ఉషారాణికి, పి ఆర్ పి నుండి ఎం టి, గా ఎలా ప్రమోషన్ ఇస్తారని ప్రశ్నించారు. రిటర్న్ టెస్ట్ లో పాస్ అయిన వారు 13 మంది ఉన్నారని, నియోజకవర్గంలో అర్హత కలిగిన దళిత మహిళల ఉద్యోగులు ఉన్నారని, వారిని కాదని చిత్తూరు జిల్లా నివాసి, అగ్రవర్ణాలైనా, రాజకీయ పలుకుబడితో , ప్రాజెక్టు రీసెర్చ్ పర్సన్, నుండి మాస్టర్ ట్రైనీగా, ఎలా ప్రమోషన్ ఇస్తారని వారు ప్రశ్నించారు.

డిపిఎం ఈ ప్రమోషన్ ఇచ్చి వెళ్లిపోయారన్నారు. ఎమ్మెల్యే జోక్యం చేసుకొని, నియోజకవర్గంలో స్థానిక దళిత ఉద్యోగులకు అర్హత కలిగిన వారికి ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు . అంతగా ఆమె

కావాలనుకుంటే, ఆమె సొంత చిత్తూరు జిల్లాకు గాని,ఇతర నియోజకవర్గాల గాని బదిలీ చేయాలని కోరారు. లేకుంటే అక్రమ ప్రమోషణకు నిరసనగా ఆందోళన చేస్తామని ఉద్యోగులు ముక్తకంఠంతో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో, పకృతి వ్యవసాయ సిబ్బంది బుజ్జమ్మ, జయమ్మ, చంగల్ రాయుడు, గోవిందు, సుజాత, సుమలత, లోకేశ్వర్ రెడ్డి, బుల్లయ్య, గురువులు, వెంకటరత్నం, బేబీ సుజిత, వెంకటరమణ, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

### వర్షాలు కురవాలని గ్రామదేవత

# గంగమ్మ అమ్మవారికి పూజలు



**సిద్ధవటం-సూర్యవాస్తవం :** సిద్దవటం ఎగువపేట బస్టాండ్ వద్ద వెలిసిన గ్రామదేవత గంగమ్మ అమ్మవారికి ఆదివారం సకాలంలో వర్షాలు పడాలని అమ్మవారి విగ్రహానికి 101 బిందెలు నీళ్లు పోసి అమ్మవారికి పసుపు కుంకుమతో అలంకరించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు అతికారి దినేష్ మాట్లాడుతూ వర్షాలు సకాలంలో పడాలని ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేశామని అమ్మవారి కృపతో ప్రతి రైతు సాగు చేసిన పంటలు అపారంగా పండి సిరి సంపదలతో విరజిల్లాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని రాబోయే రోజుల్లో ప్రతి రైతుకు మేలు చేసే విధంగా నదులు అనుసంధానం అవుతున్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిత్యం ప్రజల కోసమే పనిచేస్తున్నారని గ్రామాలు అభివృద్ధి చెందే విధంగా రాష్ట్రంలో ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామసభలు జరగడం అభివృద్ధికి తొలిమెట్టు అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో సర్పంచులకు ఎలాంటి గౌరవం లేదన్నారు. గ్రామ దేవత అమ్మవారి ఆశీస్సులతో సకాలంలో వర్షాలు పడి ప్రతి రైతు బాగుపడాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భవనాశి ఓబులయ్య, మోడెం నాగరాజు, ఆకుల వీధి రైతులు ఆవుల సుధా, నాగేంద్ర, ఆవుల రాజా, పసుపులేటి కళ్యాణ్, కొట్టే రాజేష్, మహబూబ్ బాషా( బాబి) అక్కిశెట్టి నాగరాజ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 1 నుండి బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** సెప్టెంబర్ 1 నుండి బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం జరగనుందని కడప జిల్లా బిజెపి అధ్యక్షులు వంగల శశిభూషణ్ రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక గోపికృష్ణ స్కూల్ నందు బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి, జిల్లా పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమం పా అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆయన సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమానికి జిల్లా జోనల్ ఇన్చార్జ్ బిట్టా శివ నారాయణ, బద్వేలు బిజెపి అభ్యర్థిగా పోటీ చేసిన బొజ్జ రోషన్న, ప్రొద్దుటూరు టౌన్ ప్రెసిడెంట్ నాగేంద్ర, సీనియర్ బిజెపి నాయకులు కోనేటి కృష్ణ ప్రదీప్ తదితరులు పాల్గొనగా సభ్యత్వ నమోదు అభియాన్ కార్యక్రమం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణ్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం సెప్టెంబర్ ఒకటవ తేదీ నుండి ప్రారంభమవుతుందని, కావున ప్రస్తుతం వున్న నాయకులు, కార్యకర్తలు బిజెపి మిత్రపక్షాలు కాకుండా ఇతర పార్టీల నుండి బిజెపి విధానాల పట్ల ఆసక్తి కలిగిన వారికి పార్టీ సభ్యత్వం అందించాలని సూచించారు. ఆసక్తి కలిగిన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిత్ర నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శులు వెంకట సుబ్బారెడ్డి, వట్టి శ్రీనివాసులు, కృష్ణ ప్రదీప్ రెడ్డి, పొద్దుటూరు పట్టణ అధ్యక్షులు వంకదార నరేంద్రరావు, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమృతనగర్‌లో నాకాబంది



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** ఎస్పీ ఉత్తర్వుల మేరకు ప్రొద్దుటూరు డిఎస్పీ భక్తవత్సలం ఆదేశాల మేరకు ఆదివారం రూరల్ సిఐ మద్దిలేటి ఆధ్వర్యంలో అమృత నగర్ లో నాకాబంది నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ సిఐ, సిబ్బంది అమృత నగర్ లో సరైన పత్రాలు లేని 45 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడరాదని, అసాంఘిక కార్యక్రమాలను ప్రోత్సహించరాదని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు యుగంధర్, దేవ కిరణ్, గోవిందరెడ్డి, రామకృష్ణారెడ్డి టౌన్ ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పత్తికొండ డిఎస్పీగా వెంకటరామయ్య బాధ్యతలు స్వీకరణ

**పత్తికొండ (సూర్య వాస్తవం):** పత్తికొండ డిఎస్పీగా కార్యాలయంలో పత్తికొండ సబ్ డివిజన్ డిఎస్పీగా వెంకటరామయ్య శనివారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ కు బదిలీ అయ్యారు. డిఎస్పీ వెంకటరామయ్య ను పత్తికొండ అర్బన్ సీఐ జయన్న మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

## డ్వాక్రా మహిళలను లక్షాధికారులను చేయడమే లక్ష్యం

**కోడుమూరు (సూర్య వాస్తవం):** ఆదివారం నాడు కోడుమూరు నియోజకవర్గం ఎంఎల్ఏ బొగ్గుల దస్తగిరి కర్నూలు కలెక్టరేట్ ఆఫీస్ డి . ఆర్.డి.ఏ పీడి ఆహ్వానం మేరకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డ్వాక్రా మహిళలకి లక్ పత్ దీదీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. డ్వాక్రా మహిళలను లక్షాధికారులను చేయాలని ఉద్దేశంతో బ్యాంక్ లింకేజ్ ద్వారా రుణాలు మంజూరు చేసి వారికి చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ మండలం ఏ . పీ.ఏం, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కాటేస్తున్న కామాంధులు..!

- ఆడపిల్లలపై వరుసగా అఘాయిత్యాలు
- బలైపోతున్న పసికూనలు, బాలికలు, యువతులు, మహిళలు



**కడప బ్యూరో సూర్యవాస్తవం :** రాష్ట్రంలో ఆడ పిల్లలపై వరుసగా అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నాయి. పసికూనలు, బాలికలు, యువతులు. మహిళలు, వృద్ధురాలు.. ఇలా తేడా లేకుండా.. కామాంధులు వారి పశువాంఛను తీర్చుకుంటున్నారు. తాజాగా తిరుపతి జిల్లాలో దారుణ ఘటన చోటుచేసుకుంది. ప్రభుత్వ బాలికల పరిశీలన గృహం (జువైనల్ హెరీమ్ లో ఉండే బాలికపై అత్యాచారయత్నం జరిగింది. తిరుపతి నగరంలో అనాథ బాలికలతో పాటు నేర చరిత్ర ఉన్న బాలికల కోసం ప్రత్యేక వసతి గృహం ఉంది. ఈ వసతి గృహంలో ఉండే బాలికలు వివిధ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్నారు. ఈ నెల 21న నెహ్రూ మున్సిపల్ స్కూల్ వద్దకు వచ్చి స్టడీ అవర్లో బాలికపై అత్యాచారయత్నంకు పాల్పడినట్టు తెలుస్తోంది. తరహాలో రెండు రోజుల క్రితం శ్రీకాళహస్తిలోనూ గురువారం మరో ఘోరం చోటు చేసుకుంది. మైనర్ బాలికపై నలుగురు సామూహికంగా అత్యాచారం చేశారు. దీనిపై పోలీసులు ఫోక్సో కేసు నమోదైంది.

తిరుపతిలో దారుణం వెలుగుచూసింది. నగరంలోని ఓ పాఠశాలలో బాలికపై వ్యక్తి అత్యాచారానికి పాల్పడగా ఈ ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నగరంలోని ఓ ప్రభుత్వ బాలికల వసతి, పరిశీలన గృహంలో ఉంటున్న బాలిక (14) తొమ్మిదో తరగతి చదువుతోంది. సత్యవేడు మండలం కన్నవరానికి చెందిన రుషి (40) బుధవారం మధ్యాహ్నం భోజన విరామం సమయంలో పాఠశాలలో ప్రవేశించి ఆమెపై అఘాయిత్యానికి ఒడిగట్టాడు. ఒంటిపై గాయాలతో ఉన్న బాలికను గుర్తించిన తోటి విద్యార్థులు, సిబ్బంది ప్రశ్నించగా ఆమె జరిగిన విషయం చెప్పింది. అనంతరం బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు చక్రవారం నిందితునిపై కేసు నమోదు చేశారు. కాగా, హాస్టల్ కు సరుకులు సరఫరా చేసే నిందితుడు బాలికతో పరిచయం ఏర్పరుచుకుని అత్యాచారానికి పాల్పడినట్లు తెలుస్తోంది. అయితే, ఈ ఘటన బుధవారమే జరిగినా వసతి గృహం అధికారులు గోప్యంగా ఉంచడంతో ఆలస్యంగా వెలుగుచూసింది. దీనిపై పలు సందేహాలు వ్యక్తమవుతుండగా పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

**శ్రీకాళహస్తిలో మరో ఘోరం:**

అటు, శ్రీకాళహస్తిలో మరో ఘోరం జరిగింది. మైనర్ బాలికపై నలుగురు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. బాలిక గర్భం దాల్చడంతో అసలు విషయం వెలుగుచూసింది. పోలీసులు, బాధి కుటుంబీకులు తెలిపిన వివరాలు ప్రకారం.. బహదూర్ పేటకు చెందిన బాలిక చిన్నతనంలోనే తన తల్లిదండ్రులను కోల్పోగా అమ్మమ్మ సంరక్షణలో ఉంటూ చదువుకుంటోంది. ఈ క్రమంలో నలుగురు యువరులు ఆమెకు మాయమాటలు చెప్పి పలుమార్లు ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ విషయం ఎవరికైనా చెప్తే చంపేస్తామని బెదిరించడంతో బాలిక మిన్నకుండిపోయింది. అయితే, ఇటీవల అత్యాచార విషయం వెలుగులోకి రావడంతో గ్రామ పెద్దలు పంచాయతీ పెట్టి నిందితులను మందలించి వదిలేశారు. ఈ క్రమంలో బాలిక గర్భం దాల్చిన విషయం తెలుసుకున్న అమ్మమ్మ గురువారం రాత్రి శ్రీకాళహస్తి రెండో పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. దీంతో నలుగురు నిందితులపై పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. బాలికను వైద్య పరీక్షల నిమిత్తం శుక్రవారం ప్రాంతీయ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి అక్కడి నుంచి తిరుపతి రుయాకు తరలించారు. నిందితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

**యువత గంజాయి, మద్యం, డ్రగ్స్ కు బానిసై..**

రాష్ట్రంలో గంజాయి, మద్యం, డ్రగ్స్ కు బానిసైన యువత మత్తులో కామవాంఛ తీర్చుకునేందుకు చిన్నారులపై పశువుల్లా ప్రవర్తిస్తూ అత్యాచారాలకు పాల్పడుతుండడం విద్యార్థినీయుల తల్లిదండ్రుల్లో భయాందోళన వ్యక్తమవుతోంది. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## చెట్ల సంరక్షణకు గ్రీన్ ఆర్మీ ముందడుగు



**అనంతపురం (సూర్య వాస్తవం):** పర్యవరణాన్ని కాపాడండి, లేకపోతే మానవ జాతికి చాలా ప్రమాదం' అని చెట్లు ఘోషిస్తున్నాయి. చెట్లు కూడా పర్యావరణంలో భాగమే అని అంటున్నారు డిస్కవర్ అనంతపురం గ్రీన్ ఆర్మీ వ్యవస్థాపకులు అనిల్ ..... అందులో భాగంగా ఆదివారం నాడు మరో మహా వృక్షాన్ని 4 టన్నుల మెడీ పండు వృక్షం తరలించిన గ్రీన్ ఆర్మీ అనంతపురం నగరంలో మహా వృక్షాలను ఒక చోట నుండి మరొక చోటికి తరలిస్తూ వాటికి జీవం పోస్తున్నరు డిస్కవర్ అనంతపురం గ్రీన్ ఆర్మీ నగరంలో 40 సంవత్సరాల మేడిపండు మహావృక్షాన్ని పాతూరు పోలీస్ స్టేషన్ దగ్గర నుండి దిశా పోలీస్ స్టేషన్ దగ్గరకు తరలించారు. ఈ మొత్తం ప్రక్రియ సుమారు నాలుగు గంటలసేపు పట్టడం ఇందులో మున్సిపాలిటీ వారు పోలీస్ సిబ్బంది ప్రజలు అంతా కలిసికట్టుగా ఈ చెట్టుని బ్రతికించాలని సంకల్పించి ఈరోజు ఈ మహా వృక్షాన్ని తరలించారు. ఒక మహా వృక్షాన్ని బ్రతికించడం వెయ్యి మొక్కలు నాటడంతో సమానం అని చెప్పారు గ్రీన్ ఆర్మీ వ్యవస్థాపకులు అనిల్ కుమార్ ఇప్పటికే నగరంలో 8 మహా వృక్షాలను తరలించి వాటన్నిటిని బ్రతికించిన ఘనత గ్రీన్ ఆర్మీదే. ఈ నాలుగు వేల కిలోల మహా వృక్షం మరో 56 రోజుల్లో జీవం పోసుకుంటుందని దానికి ప్రతిరోజు సుమారు 2000 లీటర్లు నీటితో దాని బాగోగులు చూసుకోవాలని గ్రీన్ ఆర్మీ ప్రధాన వాలంటీర్ సోహెల్ చెప్పారు. నగరంలో ఎక్కడైనా ఏ మహావృక్షమైన తప్పనిసరి పరిస్థితుల్లో కొట్టివేయాల్సి వస్తే మొదట గ్రీన్ ఆర్మీ ఫోన్ నెంబర్ కి కాల్ చేయాలని వాటిని ఎలా బతికించాలో చూసి దాన్ని ఇలా తరలించి వాటికి జీవం పోస్తామని చెప్పారు.



## త్వరితగతిన వంతెన పనులు పూర్తిచేయండి



**పత్తికొండ (సూర్య వాస్తవం):** మండలం లోని చింతకుంట నుండి బళ్ళారి వెళ్లే మార్గంలో జాతీయ రహదారి పై ఉన్న తాత్కాలిక వంతెన గత నాలుగు రోజులుగా కురిసిన వర్షానికి తెగిపోయింది. దీంతో ఈ వంతెనను పత్తికొండ ఆర్డీఓ రామ లక్ష్మి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ రామలక్ష్మి మాట్లాడుతూ వాహనదారులు ప్రయాణికులకు ఇబ్బంది పడకుండా తాత్కాలిక వంతెన చేపడతాం అలాగే త్వరితగతిన వంతెన నిర్మాణానికి సంబందిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ నజీమ భాను, డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మి, వీ ఆర్ వో లింగప్పా గ్రామస్తులు పాల్గొన్నారు.

## అనుమతి పత్రాలు లేని ఇసుక ట్రాక్టర్ సీజ్



**నార్పల-సూర్య వాస్తవం:** మండల కేంద్రమైన నార్పలలో ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను ఆదివారం సీజ్ చేసి నార్పల పోలీస్ స్టేషన్ కు సింగనమల సర్కిల్ సీఐ కౌలుట్లయ్య తరలించారు. నార్పల ఎస్సై సాగర్ చార్జ్ తీసుకున్న రెండు రోజులకే అక్రమార్కుల గుండెల్లో రైళు పరిగెత్తిస్తున్న సిఐ కౌలుట్లయ్య ఎస్సై సాగర్. వీరి పనితీరును గురించి మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.